విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల అందజేత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు, సునీత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. గొల్లవిల్లి పంచాయతీ వాడపర్రు ఇందిరా నగర్ ఎంపిపి పాఠశాల్లోని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళను గుడ్ సీట్ ఫౌండేషన్ సభ్యులు అందజేసి క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ వార్డు సభ్యులు జినిపే మహాలక్ష్మి, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పరమట రాజేష్, భీమేష్, దోనిపాటి రాంబాబు, పరమట మురళి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న 'గుడ్‌సీడ్' సభ్యులు

ఉపాధి కూలీల పస్తులు

- మళ్లీ వేతనాలు పెండింగ్
- 6 వారాలుగా అందక అవస్థలు
- రూ.121 కోట్లకు పైగా బకాయిలు
- అప్పులతో భారంగా కార్మికుల జీవనం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కూలీ పనులకు వెళితేనే గాని పూట గడవదు. ప్రస్తుతం వ్యవసాయ పనులు అంతగా లేకపోవడంతో ఉపాధి హామీ పనులకు వెళుతున్నాం. గత 6 వారాలుగా వేతనాలు అందడం లేదు. కుటుంబాలను పోషించుకొనేందుకు అప్పులు చేయాల్సి వస్తోందని పలువురు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులర్‌గా పనికి వెళుతున్న ఒక్కో కూలీకి సుమారు రూ.12 వేలు వేతనం సొమ్ములు రావాల్సి ఉందని చెబుతున్నారు. మొత్తంగా రూ.121 కోట్ల వరకూ పెండింగ్ ఉంది.

వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో కూలీలకు అక్కరకు రాకుండా పోతుంది. సకాలంలో వేతనాలు అందించకుండా కాలయాపన చేస్తున్నది. పని చేసినా వారాలు తరబడి సొమ్ములు చెల్లింపులు లేక పలువురు కూలీలకు పస్తులు తప్పడం లేదు. కొందరు అప్పులు చేసి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి నెలకొంది.

సుమారు రూ.121 కోట్లు పెండింగ్

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 6,92,890 జాబ్ కార్డులుండగా సుమారు 4 లక్షల కుటుంబాలు పనులు చేస్తున్నారు. ఈ కుటుంబాల్లో దాదాపు 6 లక్షల మంది కూలీలు రెగ్యులర్‌గా పనులకు వెళుతున్నారు. ప్రస్తుతం కాకినాడ జిల్లాలో 45 వేల మంది, తూర్పు గోదావరి జిల్లాలో 25 వేల మంది, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 30 వేల మంది మొత్తంగా ఉమ్మడి జిల్లాలో సుమారు లక్ష మంది పనులకు వెళుతున్నారు. ఇప్పుడు వ్యవసాయ పనుల సీజన్, అయినా కూలీలకు ఉపాధి లభించని పరిస్థితి. సాగునీరు సక్రమంగా అందని నేపథ్యంలో రైతులు వరి పంట సాగు ఆలస్యంగా మొదలు పెట్టారు. నారు వేయడంలో కూడా జాప్యం చోటు చేసుకుంది. దీంతో వ్యవసాయ పనులు అంతంత మాత్రంగానే దొరుకుతున్నాయి. దీంతో అనేకమంది కార్మికులను ఉపాధి పనులే ప్రధానంగా ఆదుకుంటున్నాయి. ఈ తరుణంలో పని చేసిన ఒకటి, రెండు వారాల్లో కూలీల ఖాతాల్లో డబ్బులు జమ చేసేవారు. కానీ ఈ ఏడాది మే 20 నుంచి నేటి వరకు చేసిన పనులకు వేతనాలు మంజూరు కాలేదు. అంటే దాదాపు 6 వారాలుగా సొమ్ములు అందడం లేదు. రోజుకు ఒక్కొక్కరికీ 42 రోజులకు వేతనం అందాల్సి ఉంది. మొత్తంగా సుమారు రూ.121 కోట్ల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి.

నేటికీ సొమ్ములు పడలేదు

నిత్యం ఉపాధి పనులకు వెళుతున్నాను. రోజుకు రూ.300 చొప్పున వేతనాలు రావాల్సి ఉంది. కానీ నేటికీ ఖాతాలో సొమ్ములు పడలేదు. అధికారులను అడుగుతుంటే మాకేమీ తెలియదు అంటున్నారు. రోజూ వారీ కూలీ డబ్బులపై ఆధారపడే మాకు సకాలంలో ఇవ్వకపోతే ఎలా బతకాలి. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

- సిహెచ్.కృష్ణ, ఉపాధి కూలీ, వాకాడ, కరప

వెంటనే బకాయిలు విడుదల చేయాలి

పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలి. దాదాపు 6 వారాలుగా వేతనాలు పెండింగ్ ఉంటే వ్యవసాయ కార్మికులు ఎలా బతకాలి. తక్షణమే నూతనంగా అధికారులకు వచ్చిన ప్రభుత్వం స్పందించి బకాయి వేతనాలను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలి.

- టేకుమూడి ఈశ్వరరావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు.

సురక్షిత తాగునీరు అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో ప్రజలకు తలసరి రోజువారి ప్రామాణికంగా 55 లీటర్ల సురక్షిత తాగునీరు సమృద్ధిగా అందించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆర్డబ్ల్యుఎస్ గ్రామపంచాయతీ అధికారులు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆర్డబ్ల్యుఎస్ గ్రామపంచాయతీ మున్సిపల్ అధికారులతో సురక్షిత తాగునీరు సరఫరా అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కమ్యూనిటీ రక్షిత మంచినీటి పథకాల ద్వారా సురక్షిత తాగునీటిని నిత్యం సరఫరా చేయాలని సూచించారు. ఎక్కడ కలుషితనీరు సరఫరా కాకుండా మెలకువలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్‌సి సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్లు జి.వెంకట్రామిరెడ్డి ఎస్.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్లలో అంబేద్కర్ విగ్రహం కూల్చివేత

పరిశీలించిన డిఎస్‌పి, సిఐ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గంలో గల వెల్ల గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గత నెల్లో ఇదే నియోజకవర్గంలోని ఎర్రపోతవరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి జూన్ 10న చెప్పుల దండలు వేసి అవమానించిన సంఘటన మరొక ముందే వెల్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేయడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడ పదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల్లో ఒకటి ఉంచి అంబేద్కర్ విగ్రహం కూల్చివేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. విగ్రహం కూల్చి వేయడం తెలుసుకున్న సచివాలయం సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో డిఎస్‌పి బి.రామకృష్ణ, సిఐ.దొరరాజు, ద్రాక్షారామ ఎస్ఐ సురేంద్ర, కె.గంగవరం ఎస్ఐ జానీ భాష సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పలువురు దళిత నాయకులు, మండల అధ్యక్షులు అంబటి భవాని, రవ్వా భూషణం,గ్రామ సర్పంచ్ వి.సూరిబాబు, సంఘటన స్థలాన్ని పరిశీలించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ బందాలు ఇక్కడ తనిఖీలు నిర్వహిస్తున్నారు.

కూల్చివేసిన అంబేద్కర్ విగ్రహం

విలేకరులతో మాట్లాడుతున్న డిఎస్‌పి రామకృష్ణ

నిందితులను కఠినంగా శిక్షిస్తాం: డిఎస్‌పి

వెల్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం కూల్చేసిన వారినిశిక్షిస్తామని రామచంద్రపురం డిఎస్‌పి బి.రామకృష్ణ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా సున్నితమైన అంశాలని గ్రామస్తులు సమయమం పాటించాలన్నారు. ఇటువంటి రెచ్చగొట్టే విధానాలకి ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రజకుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అంబాజీపేట

రజక సమస్యల పరిష్కారమునకు కృషి చేస్తూ వారికి అండగా ఉంటానని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. అంబాజీపేట రజక సంఘం నాయకులు పి.గన్నవరం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం ఎంఎల్ఎకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి బిసిసెల్ జిల్లా కార్యదర్శి అధికారపు వివి సత్యనారాయణ, మండల రజక అధ్యక్షులు నేదునూరి కళ్యాణ్, కమిడి అబ్బు, కేశనకుర్తి నూకరాజు, మానేపల్లి సాయిబాబు, నేదునూరి వెంకటరమణ, పాలెపు రామకృష్ణ స్వామి, రజక నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ గిడ్డిని సత్కరిస్తున్న రజక నాయకులు

బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. అంబాజీపేట, పుల్లేటికుర్రు హైస్కూల్లో హెచ్‌ఎం కె.సాయిరాం, కె.కనకదుర్గల అధ్యక్షతన విద్యార్థులకు విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, సర్పంచ్‌లు నాగాబత్తుల శాంతా కుమారి, జల్లి బాలరాజు, ప్రజాప్రతినిధులు విద్యార్థులకు విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కో కన్వీనర్ డివివి.సత్యనారాయణ, నాయకులు జివి.రాఘవులు, బి.పెదబాబు, కొర్లపాటి గోపి, శిరిగినీడి వెంకటేశ్వరరావు, మైపాల్ తాతాజీ, అరిగెల సూరిబాబు, ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, ఎస్ఐ కె.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్

వాహనదారులు హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

వాహనదారులంతా విధిగా హెల్మెట్ ధరించాలని ముమ్మిడివరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కోర్టు ప్రాంగణంలో శుక్రవారం రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వాడకంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మేజిస్ట్రేట్ రహంతుల్లా మాట్లాడుతూ మోటారు వాహన చట్టం నిబంధనల ప్రకారం మోటారు సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ విధిగా డ్రయివింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, డ్రయివింగ్ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చినా, డ్రైవింగ్ చేసినా చట్ట ప్రకారం శిక్షలు తప్పవని వివరించారు. వాహనదారులంతా నిబంధనలు పాటించి, పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి సత్యనారాయణ న్యాయవాదులు పోలీసులు మరియు పలువురు వాహనదారులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల వ్యాప్తంగా ఉన్న కార్మికులందరి సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కాట్రేనికోన మండల సిఐటియ కమిటీ సమావేశం విప్పర్తి మోహన్‌రావు అధ్యక్షతన మెయిన్ స్కూల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి దుర్గ ప్రసాద్ ప్రతినిధిగా హాజరయ్యి మండలంలో కార్మిక పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం కార్మిక సమస్యల పరిష్కారం చేయలేదని ఈ ప్రభుత్వలో ఆయ్యినా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ౧ండలాల్లో ఉన్న టిడిపి నాయకులు స్పందించి గత ప్రభుత్వం చేసిన పొరపాట్లను చేయకుండా ఆపాలని డిమాండ్ చేశారు. బలుసు తిప్ప,కోప్పుగుంట, పల్లిపాలెం స్కూల్లో పనిచేస్తున్న వర్కర్లను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. జూలై 10 తేదీ కోర్కెల దినం సందర్భంగా మండల తహాశీల్దార్ ఆఫీస్ వద్ద కార్మిక వర్గం పాల్గొని ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ విత్తనాల రాంబాబు, గంజా సత్తిబాబు, మొల్లేటి వెంకటలక్ష్మి, గిడ్డ రత్నకుమారి, బొం తు పార్వతి, సాధనాల ఉమామహేశ్వరి, గుత్తుల కనకదుర్గ పాల్గొన్నారు.

పాల్గొన్న సిఐటియు నాయకులు

మొక్కలను రక్షించాలని ర్యాలీ

ప్రజాశక్తి-అమలాపురం

గొల్లగూడెం ఆదిత్య పాఠశాల్లో వనమహోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వారోత్సవాలు నిర్వహించారు.అందులో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం సేవ్ ట్రీ , సేవ్ లైఫ్ 'నినాదంతో ర్యాలీ నిర్వహించారు. వివిధ రకాల మొక్కలు, వాటి ఉపయోగాలను వివరించడమైనది. ప్రిన్సిపల్ లక్ష్మి దేవి మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ నుండి మనల్ని మనం రక్షించుకోవాలంటే మొక్కలని పెంచుతూ పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూల కుండీలను ఆర్.సత్య నారాయణ కి ఆదిత్య స్కూల్ గొల్లగూడెం విద్యార్థులు బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, ఉపాధ్యాయులను చైర్మన్ ఎన్. శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్ శృతిరెడ్డి , ప్రిన్సిపల్ కె.లక్ష్మీదేవి అభినందించారు.

ప్రజా సమస్యలపై పోరాడే పత్రిక 'ప్రజాశక్తి'

ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభలో పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

ప్రజాశక్తి-పి.గన్నవరం

ప్రజా సమస్యలపై పోరాడే పత్రిక 'ప్రజాశక్తి' అని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పి.గన్నవరం క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాశక్తి' ప్రచురించిన ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాశక్తి దినపత్రిక ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తోందన్నారు. నియోజకవర్గంలో సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ కథనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి సహకరించాలని కోరారు. అందంగా ప్రత్యేక సంచిక తీసుకొచ్చిన ప్రజాశక్తి సిబ్బందిని ఆయన అభినందించారు. తొలుత 'ప్రజాశక్తి' బృందం ఎన్నికల్లో విజయం సాధించిన గిడ్డి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపింది. ఈ ఆవిష్కరణలో ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి, జనసేన రాష్ట్ర నాయకులు వాసంశెట్టి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, టిడిపి పి.గన్నవరం నియోజకవర్గం కోకన్వీనర్ డివివి.సత్యనా రాయణ, జడ్‌పిటిసి మాజీ సభ్యులు బొంతు పెదబాబు, సొసైటీ మాజీ అధ్యక్షులు గణపతి వీర రాఘవులు, సర్పంచుల సమాఖ్య నియోజవర్గ అధ్యక్షులు అడబాల తాతకాపు, జనసేన సీనియర్ నాయకులు కంకిపాటి నరసింహారావు, టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీను, వాకలగరువు సర్పంచ్ మద్దింశెట్టి దొరబాబు, టిడిపి మండల అధ్యక్షులు దంతులూరి శ్రీనురాజు, ఎంపిటిసి సమాఖ్య ఎ.సూరయ్య కాపు, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రజాశక్తి' ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

ఆరు విద్యుత్ టాన్స్‌ఫార్మర్ల మంజూరు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కోరుమిల్లి గ్రామానికి ఆర్‌డిఎస్ఎస్ స్కీం ద్వారా 6 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మంజూరయ్యాయి. కొద్ది కాలంగా గ్రామంలో లో వోల్టేజ్, ఓవర్ లోడ్ సమస్యలు ఉండడంతో ఆర్ డి ఎస్ఎస్ స్కీమ్ ద్వారా గ్రామానికి నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మంజూరయ్యాయని, వీటిని త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు రామచంద్రపురం డిఇ వై.విజయ్ నంద్ తెలిపారు. ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు చొరవతో సమస్య పరిష్కారమైందని గ్రామ సర్పంచ్ ఆచంట సత్యనారాయణ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుంకరబుజ్జి, ఎఇ సాలెంరాజు, విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఎస్‌సి హస్టల్లో చదువుతున్న విద్యార్థులకు సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసులు, చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. రామచంద్రపురంలో ఎస్‌సి బాలురు, ఎస్‌సి బాలికలు వసతి గృహాలను శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో హస్టల్ వార్డన్లు, వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు బియ్యం, నిత్యావసరాల అందజేత

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

అంగర లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన రెండు బాధిత కుటుంబాలకు శుక్రవారం స్థానిక డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వరరావు బియ్యం , నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కూలీ కుటుంబీకులు మేడిద సత్యవతి, మేడిద దుర్గాభవానీ తాటాకు ఇంట్లో నివాసం ఉంటుండగా రాత్రి సమయంలో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వస్యం కోల్పోయారు. దీంతో డిటి స్పందించి తమ వంతు సహకారంగా బియ్యం, బట్టలు ,వంట సామాగ్రి, నిత్యావసర సరుకులు ,తదితర వాటిని బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ.శ్రీనివాస్, విఆర్‌ఒలు పి నాగమణి, ఎన్‌వి.ప్రసాద్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధుల నిర్మూలన

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రతతో వ్యాధుల నిర్మూలించవచ్చునని సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్.రాజకుమార్ పేర్కొన్నారు. కొత్తలంక పిహెచ్‌సి సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తలంక గ్రామంలో డెంగీ వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ జి శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-ఆలమూరు

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జొన్నాడకు చెందిన టిడిపి నాయకులు తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి దుర్గాప్రసాద్ అన్నారు. వారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తమ సొంత నిధులతో ఉచిత నోటు పుస్తకాలు, కిట్లను పంపిణీ చేశారు. మల్లిడి సూర్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



9న కౌలు రైతుల జిల్లా సదస్సు

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురులో ఈ నెల 9న జరుగు కౌలు రైతుల సదస్సును జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అప్పారి వెంకటేశ్వరరావు అన్నారు. మామిడికుదురులో తెలుగు రైతు రాజోలు నియోజకవర్గ అధ్యక్షులు ఈలి శ్రీనివాసరావు ఇంటి వద్ద శుక్రవారం నిర్వహించినకౌలు రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడు తూ కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసంఈ సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఈ సదస్సుకు కౌలు రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కౌలు రైతులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకు రుణాలు ఇవ్వాలని జిల్లాలో పూడుకు పోయిన డ్రైనేజీలు వ్యవస్థను మెరుగుపరచాలని గత సీజన్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి నేటికీ డబ్బులు చెల్లించాలని, కౌలు రైతులందరికీ సబ్సిడీపై ఎరువులు పురుగుమందులు సరఫరా చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ధాన్యానికి మద్దతు ధర 50 శాతం అదనంగా ఇవ్వాలని తదితరు డిమాండ్ల పరిష్కారం కోసం ఈ సదస్సు ఏర్పాటుచేశారన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కారెం వెంకటేశ్వరరావు, తాడి శ్రీరామమూర్తి, కె.శంకర్, కడలి కష్ణమోహన్, సాపే ఏకాదశి, పెంచేటి విజయభాస్కర్, కంచి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సు ఏర్పాటుపై సమావేశంలో చర్చిస్తున్న నాయకులు

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌కు మొక్క బహూకరిస్తున్న ఎపి సర్పంచ్‌ల సమాఖ్య

కలెక్టర్‌ను కలిసిన ఎపి సర్పంచ్‌ల సమాఖ్య కార్యవర్గం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్.మహేష్ కుమార్ ను ఎపి సర్పంచ్ ల సమాఖ్య కార్యవర్గ సభ్యురాలు పెనుమల సునీత వెడుకొండలు అధ్యక్షతన శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి సర్పంచ్ సేవారత్న, నేషన్ అవార్డు గ్రహీత కరాటం ప్రసన్న ప్రవీణ్, తాండవపల్లి సర్పంచ్ గంగుమళ్ళ ఏసుబాబు, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.మనోహర్, కరస్పాండెంట్ కె.నరసింహరావు, కె.శ్రావణ్ దీలిప్, ఎం.సునీల్ చంద్ర,పి.దొరబాబు, మోహన్, వై.వరప్రసాద్, జాన్ పాల్ తదితరులు జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం జెసిని కలిసి పలు సమస్యలు పరిష్కరించాలి కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో పాటు గుణాత్మక విద్యను బోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆత్రేయపురం మండల ఎంఇఒలు వరప్రసాద్, మచ్చా సాహెబ్ లు అన్నారు. శుక్రవారం మండలంలోని మెర్లపాలెం, తాడిపూడి గ్రామాలను పర్యటించి 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలసి చైతన్యం పరిచి ప్రభుత్వ పాఠశాల్లో నూతన విద్యార్థులు చేరేలా స్థానిక ఉపాధ్యాయులతో కలిసి క్యాంపెయిన్ చేశారు. మెర్లపాలెం నెంబర్ వన్ ప్రాథమిక పాఠశాల్లో నూతన విద్యార్థుల్ని జాయిన్ చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు సరిదే ప్రసాద్, చింతా శ్యామ్ కుమార్, కడలి ప్రసాద్ పాల్గొన్నారు

క్యాపిటల్‌లో విజయవంతంగా 'స్కిఫీ' శస్త్రచికిత్స

ప్రజాశక్తి-అమలాపురం

బాలుని కాలు తుంటి ఎముక వ్యాధి స్కిఫీకి సంబంధించిన శస్త్రచికిత్సను పట్టణంలోని క్యాపిటల్ ఆసుపత్రి వైద్యులు ఎన్.విజయ్ కుమార్ విజయవంతంగా నిర్వహించారు. దీంతో బాలుడు తిరిగి నడిచేలా చేశారు. శుక్రవారం డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ స్కిఫీ వ్యాధి 10 సంవత్సరములు వయసు నిండిన పిల్లల్లో వచ్చే అరుదైన వ్యాధి అని అన్నారు. దీనిని స్లిప్డ్ క్యాపిటేట్ ఫెమోరల్ ఎపిఫిసిస్ (స్కిఫీ) లేదా స్లిప్డ్ అప్పర్ ఫెమోరల్ ఎపిఫిసిస్ అని కూడా పిలుస్తారన్నారు. ఈ వ్యాధి వలన తుంటి బాలు సంబంధిత వ్యాధి సోకి తుంటి బాలులో ఎపిఫిసిస్ జారీ కాలుకు అందించే రక్త సరఫరాను అడ్డుకుని ఎముక ఎదుగుదల ఆపడం వలన జీవితాంతం బాధితులను వికలాంగునిగా చేస్తుందన్నారు. అల్లవరం మండలం రెల్లిగడ్డ గ్రామానికి చెందిన అనిల్ అనే 16 సంవత్సరముల బాలుడు సరిగా నడవలేని పరిస్థితుల్లో అనేక ఆసుపత్రులు తిరిగి క్యాపిటల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ విజయ్ కుమార్‌ను సంప్రదించారు. కుడి కాలి తుంటి ఎముకలో ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారించారు. బాలుడిని పరిశీలించిన విజయ్ కుమార్ బాలుడికి సోకిన వ్యాధి గురించి తల్లిదండ్రులకు వివరించి శస్త్ర చికిత్స అవసరమన్నారు. అందుకు అంగీకరించిన తల్లిదండ్రులు క్యాపిటల్ హాస్పిటల్లో బాలునికి డాక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. అనంతరం బాలుడు వెంటనే కోలుకోవడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ విజయకుమార్‌కు తల్లిదండ్రులు కతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ విజయకుమార్‌ను పట్టణ ప్రముఖులు పలువురు వైద్యులు, బాలుని బంధువులు అభినందనలు తెలిపారు.

బాలునికి శస్త్ర చికిత్స నిర్వహిస్తున్న డాక్టర్ విజయకుమార్, (ఇన్‌సెట్)లో వైద్యులు ఎన్.విజయ్‌కుమార్

నేరాలు ఘోరాలు

కారు బోల్తా : తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కాకినాడ బీచ్‌కి వెళ్లి తిరిగి మంగళగిరి వెళుతున్న కారు అదుపుతప్పి ముమ్మిడివరం విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంతం బైపాస్ రోడ్డులో బోల్తా కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మంగళగిరి కి చెందిన విద్యార్థులు ఐదుగురు కారులో కాకినాడ బీచ్‌కు వెళ్లి శుక్రవారం తిరిగి వెళుతున్నారు. ఈ సమయంలో ముమ్మిడివరం బైపాస్ రోడ్డులో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో కారుకు సడెన్‌గా కుక్క అడ్డు రావడంతో దానిని తప్పించబోయి కారు బోల్తా కొట్టి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి దూసుకుపోయింది. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద కారణాలు సేకరిస్తున్నారు.

అనారోగ్య సమస్యలతో యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - చాగల్లు

అనారోగ్య సమస్యలతో ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చాగల్లు గ్రామ శివారు మీనానగరానికి చెందిన పొలిమాటి అఖిల్ తాపీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్య సమస్యతో కారణంగా పనికి వెళ్లకుండా తన అమ్మమ్మ ఇంటివద్ద ఉంటున్నాడు. గురువారం తాత, అమ్మమ్మ వైద్యం కోసం రాజమండ్రి వెళ్లారు. ఈ సమయంలో అఖిల్(19) ఉరి వేసుకుని మృతి చెందాడు. తాత ఉన్నమట్ల మునియ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పెట్రోల్‌బంక్ గుమస్తా పేర మోసం

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్లలోని ఒక పెట్రోల్ బంక్ సిబ్బందిని బురిడీ కొట్టించాడు ఒక మోసగాడు. బంకు వద్ద డీజిల్ కొట్టించుకోవడానికి వచ్చిన రైతును తాను పెట్రోల్ బంక్ గుమస్తానని నమ్మించాడు. తక్కువ ధరకే డీజిల్ పోయిస్తానని నమ్మబలికాడు. నమ్మిన రైతు 200 లీటర్ల డీజిల్‌కు లీటర్‌కు రూ.80 చొప్పున అతనికి రూ.16 వేలు చెల్లించాడు. బంకు సిబ్బందితో మాటామాటా కలిపాడు. ట్రాక్టర్‌లో డీజిల్ కొట్టించాడు. దీంతో రైతు అక్కడ నుంచి వెళ్లిపోయాడు. ఇంకో రెండు టిన్నుల్లో కొట్టాలని పక్కకు వెళ్లాడు. అక్కడ బండి స్టార్ట్ చేసుకుని పరారయ్యాడు. వ్యక్తి తిరిగి రాకపోవడంతో మోసపోయామని గుర్తించి సిసి ఫుటేజ్ ఆధారంగా ట్రాక్టర్‌ను గుర్తించారు. ట్రాక్టర్ యజమాని జరిగిన విషయాన్ని చెప్పాడు. తక్కువ రేటుకే ఆయిల్ కొట్టిస్తానన్నడంతో తాను డబ్బులు చెల్లించానని తెతలిపారు. దీంతో బంకు సిబ్బంది పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గత వారంలో ఇదే తరహాలో నల్లజర్ల లోని మరో భారత్ పెట్రోల్ బంక్‌లో ఒక వ్యక్తి రూ.20 వేలు డీజిల్ కొట్టించుకుని పనికిరాని ఎటిఎం కార్డు ఇచ్చి స్వైపింగ్ చేసుకోమన్నాడు. సిబ్బంది కార్డుతో కుస్తీ పడుతుండగా అక్కడి నుంచి ఉడాయించారు.

మెట్ల పైనుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మామిడికుదురు

బి.దొడ్డవరంలో మెట్ల పైనుండి జారిపడి పెరాలసిస్ బాధితుడు గురువారం రాత్రి మృతి చెందాడు. ఏడిద కేశవరావు (63) ఆరు సంవత్సరాల క్రితం పెరలాసిస్ స్ట్రోక్ వచ్చి కాలు, చేయి పడిపోయింది. దీంతో అతను ఇంటి వద్దనే వైద్యం పొందుతూ ఈ నెల 4 ఉదయం తన భార్య ఏడిద సాయమ్మ బాత్రూంకి తీసుకుని వెళ్లి నిమిత్తం బయటకు తీసుకువచ్చిండగా అరుగు మెట్ల పైనుండి ప్రమాదవశాత్తు జారి పడిపోయాడు. దీంతో అతని తలకు గాయమైంది. అతనిని చికిత్స నిమిత్తం కాకినాడ జిజిహెచ్ నందు తరలించారు. అతను చికిత్స పొందుతూగురువారంఅర్ధరాత్రి మతి చెందారు. విషయంపై భార్య సాయమ్మ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్సున్నట్టు ఎస్ఐ సురేశ్ తెలిపారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ చోరీ

ప్రజాశక్తి-పెదపూడి

గొల్లలమామిడాడ శివారు సూర్యనారాయణపురంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడ్డాడు. కాకినాడ రూరల్ సిఐ ఆదిరెడ్డి సన్యాసిరావు, ఎస్ఐ శోభన్ కుమార్, క్లూస్ టీమ్ ఆధ్వర్యంలో వేలి ముద్రలు సేకరించారు. సిఐ సన్యాసిరావు, ఎస్ఐ శోభన్ కుమార్లు మాట్లాడుతూ గురువారం రాత్రి 2:30 ప్రాంతంలో దుండగులు వెంకటేశ్వర స్వామి గర్భాలయంలో ఉన్న స్వామి అమ్మవార్ల వెండి ఆభరణాలను, వెండి కవచాలను, ఒక హుండీని, ఉత్సవ విగ్రహాల మంగళ సూత్రాలను అపహరించుకుపోయాడని తెలిపారు. వీటి విలువ సుమారు రూ.30 లక్షలు ఉంటుందని తెలిపారు. సిసి కెమెరాలో రికార్లయిన దశ్యాలను బట్టి 45 నుంచి 55 ఏళ్ల వ్యక్తి ఈ దొంగతనానికి పాల్పడి ఉంటాడన్నారు.

విత్తనాలు, ఎరువుల దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి-అమలాపురం

వ్యవసాయ ప్రత్యేక కమిషనర్(ఆంధ్రప్రదేశ్) ఆదేశాల మేరకు రాష్ట్రంలోని వ్యవసాయి విత్తనాల, ఎరువుల, పురుగుమందుల షాపులను తనిఖీ చేయుటకు ప్రత్యేక తనిఖీబందాలను ఏర్పాటు చేసి వివిధ జిల్లాలకు పంపించారు. అందులో భాగంగా శుక్రవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వచ్చిన తనిఖీ బందంలో శ్రీకాకుళం జిల్లా పలాస సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్‌వి. మధు, విజిలెన్స్ సిఐ లక్ష్మాజీ (అమలాపురం), అల్లవరం మండలాల్లో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల షాపుల్లోని లైసెన్సులు, రికార్డులు, స్టాకులు తనిఖీ చేశారు. రూ.0.94 లక్షలు విలువ చేసే 41.150 లీటర్ల పురుగుమందు విక్రయాలను నిలిపి వేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎంఎ షంషి, అమలాపురం మండల వ్యవసాయాధికారి కె.ధర్మ ప్రసాద్, అల్లవరం మండల వ్యవసాయాధికారి ఎన్‌వివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

డయేరియాపై అవగాహన

ప్రజాశక్తి -మామిడికుదురు

పాశర్లపూడి బొమ్మిడి పాలెంలో హెల్త్ అసిస్టెంట్ కె.సూర్యనారాయణ ఆధ్వర్యంలోశుక్రవారం డయేరియా పై అవగాహన కల్పించారు వివరాలు తో కూడిన పోస్టర్ ను ఇంటింటికి పంపిణీ చేశారు ఇంటింటికి రెండు ఒ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు కార్యక్రమంలో ఆయుష్మ విభాగము బి ఇందిర, ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

యానాం వార్తలు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యానాం ఎంఎల్ఎ అశోక్

డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - యానాం

స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం డయేరియా వ్యాధిపై ఐదేళ్ల లోపు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియా వ్యాధిపై పిల్లల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచిన నీరు మాత్రమే తాగాలని, చేతులు శుభ్రముగా కడుక్కోవాలన్నారు. వ్యాధి ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఇంటికీ జింక్ టాబ్లెట్స్, ఒఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్టు వైద్యశాఖ అధికారి టి.రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ అనురాధ, అసిస్టెంట్ డైరెక్టర్ పలాస్ కుమార్ సన్యాల్, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

ఆసుపత్రి సమస్యలపై ఎంఎల్ఎ అశోక్ సమీక్ష

ప్రజాశక్తి - యానాం

స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో ఆర్ఎఒ మునిస్వామి అధ్యక్షతన సామాన్య ఆసుపత్రికి సంబంధించి పలు అంశాలపై ఆయా శాఖల అధికారులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చాలా కాలం నుండి లిఫ్ట్ పనిచేయడం లేదని దానిని తక్షణమే రిపేర్ చేయాలని కోరారు. ఆపరేషన్ థియేటర్లో మౌలిక సదుపాయాలు, పవర్ జనరేటర్ ఏర్పాటు, విద్యుత్ లైన్లు, ఆక్సిజన్ ప్లాంట్, ఆర్ఒ ప్లాంట్, నూతనంగా వచ్చిన ఫ్రీజర్ బాక్సు ఏర్పాటు పనులు త్వరితంగా ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డిడి టి రవి శంకర్,ఎడి పలాస్ కుమార్ సన్యాల్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మల్లాడికి చెక్కును అందిస్తున్న సిఎం రంగసామి

రోడ్డు ప్రమాద బాధితులకు నగదు మంజూరు

ప్రజాశక్తి - యానాం

తాళ్లరేవు మండలం కోరంగి జంక్షన్ వద్ద గత సంవత్సరం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలోని మృతుల కుటుంబాలకు,క్షతగాత్రులకు పుదుచ్చేరి సీఎం సహాయ నిధి నుంచి రూ.20 లక్షల 50 వేల విడుదల చేసినట్టు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి కృష్ణారావు తెలిపారు. అప్పటి ప్రమాదంలో 8 మంది చనిపోగా, ఒక మహిళ ఇప్పటికీ అపస్మారక స్థితిలో ఉంది. వీరితో పాటు మరో ఐదుగురు గాయపడ్డారు. నగదు చెక్కును శుక్రవారం సిఎం రంగసామి మల్లాడి కృష్ణారావుకు అందజేశారు.

ఖాళీ స్థలాలను శుభ్రం చేయండి

ప్రజాశక్తి-కాకినాడ

పనులను తనిఖీ చేస్తున్న కమిషనర్

ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన మొక్కలు, చెత్తాచెదారులను తక్షణమే తొలగించాలని కమిషనర్ జె.వెంకటరావు స్థల యజమానులను కోరారు. అలా చేయకపోతే జరిమానా విధించాల్సి వస్తుందని హెచ్చరించారు. శుక్రవారం ఆయన గుడారిగుంట, డి మార్ట్, జయేంద్ర నగర్, లక్ష్మీ హాస్పిటల్ ప్రాంతాలలో డీ సిల్టేషన్ పనులను తనిఖీ చేశారు. అక్కడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూడికతీత పనులను రానున్న నెల రోజుల్లో కూడా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులను దష్టిలో ఉంచుకొని మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం నగరపాలక సంస్థ చేస్తున్న సేవలకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొంతమంది నగరంలో ఖాళీ స్థలాలను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారని, ఆ స్థలాలను నిర్లక్ష్యం చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఆయా స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం, డంపింగ్ యార్డుల్లా, దోమలకు నిలయంగా మాండంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా ఉంటున్నాయన్నారు. అందువల్ల ఆయా స్థల యజమానులు తక్షణమే పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంహెచ్ఒ డాక్టర్ పథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ లాజర్, ఆయా సచివాలయాల ఉద్యోగులు ఉన్నారు.

తుని పట్టణాభివృద్ధిపై యనమల సమీక్ష

ప్రజాశక్తి-కోటనందూరు

సమీక్ష నిర్వహిస్తున్న యనమల రామకృష్ణుడు

తుని పట్టణాభివద్ధిపై శుక్రవారం తేటగుంటలోని ఎంఎల్ఎ కార్యాలయంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తుని పట్టణ మున్సిపాలిటీ అధికారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ పారిశుధ్య, ఇతర శాఖ అధికారులతో శాఖా పరంగా క్షేత్రస్థాయిలో ఐదేళ్ల పరిపాలనలో సాగిన అభివృద్ధి పనులపై పెండింగ్ బిల్లులు పైన మున్సిపల్ ఆదాయం, వ్యయాలు, యనమల రామకృష్ణుడు వివరణ కోరారు. తుని పట్టణంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను మరొక స్థలానికి మార్చాలా వద్దనే అంశం పైన చర్చించారు. అధికారులకు తరువాత సమావేశంలో పూర్తి ఆధారాలతో, సమాచారంతో సమావేశానికి రావాలని యనమల సూచించారు. పారిశుధ్య పరిరక్షణపై దృష్టి సాధించాలని మున్సిపాలిటీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ రాజా అశోక్ బాబు, కుసుమంచి శోభారాణి, సుర్ల లోవరాజు, యనమల రాజేష్, మోత్కూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోషకాహార పదార్థాల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పోషకాహార సరుకులు పంపిణీ చేస్తున్న నాయకులు

రాయభూపాలపట్నంలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం 17 మంది గర్భిణులు, 20 మంది బాలింతలు, 122 మంది ఏడు నెలల నుండి 3 సంవత్సరాల బాలలకు పోషకాహారాలను పంపిణీ చేశారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టి.వెంకట రమణమ్మ ఆధ్వర్యంలో ఆరోగ్య పరిరక్షణపై జరిగిన అవగాహన సదస్సులో సిహెచ్ఒ ఊర్మిళ రక్తహీనతపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఎఎన్ఎం భారతి డయేరియాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కల్తూరి శ్రీనివాస్, మన్యం ప్రసన్నకుమార్, పెనుమర్తి దొరబాబు, నల్లల శ్రీనివాస్, సానిపిని సురేష్, సిహెచ్ఒ ఊర్మిళ, ఎఎన్ఎం భారతి, జిఎంఎస్‌కె శృతి షారోన్, బుజ్జమ్మ, ఎం.వరలక్ష్మి, ఎన్.నాగమణి, ఎన్.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాలేజీలో అధ్యాపకులను నియమించాలి

ప్రజాశక్తి-కోటనందూరు

డిఇఒకు సమస్యలు వివరిస్తున్న కృష్ణారావు

కోటనందూరులో నూతనంగా నిర్మించిన ఇంటర్ కాలేజీలో అధ్యాపకులను నియమించాలని టిడిపి నాయకులు వెలగా వెంకట కృష్ణారావు కోరారు. శుక్రవారం డిఇఒ పి.రమేష్ జెడ్‌పి హైస్కూల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు డిఇఒను కలిసి స్కూలు సమస్యలను, పరిస్థితులను ఆయనకు వివరించారు. హైస్కూల్లో నూతనంగా ఇంటర్మీడియట్ కాలేజీ నిర్మించారని, విద్యాబోధన అందించడానికి కాలేజీలో ఉపాధ్యాయులు నియామకం జరగలేదని తెలిపారు. కాలేజీ విద్యార్థులకు హైస్కూల్ ఉపాధ్యాయులతో విద్యాబోధన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు ఏ.శ్రీనివాస్, ఎం.రామశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక జగన్నాథపురం ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 310 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. పద్మశ్రీ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఎంఎస్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది డి.నాగేశ్వరరావు, ప్రవీణ, పి.సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది కేసరి శ్రీనివాసరావు, ఎంవిఎస్ రామకృష్ణ, వి.గోవిందు, సిహెచ్.శ్రీహరిరావు నాయుడు, జి.శ్రీనివాస్, పి.ధనలక్ష్మి, ప్రసాద్, కె.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలకు అనువైన రీచ్‌లను గుర్తించాలి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో ఉన్న ఏడు ఇసుక నిల్వల స్టాక్ యార్డుల్లో ఇసుక నిల్వలు చోరీ కాకుండా భద్రతా చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీస్ అధికారులను జిల్లా కలెక్టర్ మరి యు జిల్లా స్థాయి ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు కమిటీ అధ్యక్షులు, జిల్లా జాయింట్ కలెక్టర్, కమిటీ ఉపాధ్యక్షులు ఎస్.నుపూర్ అజయ్ ల అధ్యక్షతన కమిటీ సభ్యు లతో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్, అడ్మిన్ ఎస్‌పి షేక్ ఖాదర్ బాషా, భూగర్భ జల శాఖ సహాయ సంచాలకులు పి.శివప్రసాద్, డిటిఒ అశోక్ ప్రతాప్ రావు, ఆర్‌డిఒలు జెవివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వరదలు ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి

వరదలు, తుఫాన్లు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సర్వ సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో వరదలు తుఫాన్లుకు సంబంధించిన ముందస్తు చర్యలు, ముంపు బాధితుల సహాయక చర్యల సన్నద్ధతపై జిల్లాస్థాయి అధికారులతో సమీక్షించారు. గోదావరి నది ధవలేశ్వరం బ్యారేజ్ వద్ద 13.75 అడుగుల స్థాయికి వరద ప్రవహిస్తే కోనసీమ జిల్లాలో ఆ ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని సహాయక చర్యలకు యంత్రాంగం హెచ్చరికల ఆధారంగా ఉపక్రమించాలని సూచించారు.

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No.6 / 2024

Between:
వాసంశెట్టి ఏడుకొండలు ...పిటిషనర్
మరియు
1) పాట్నీడి వెంకటేష్
2) నారిన శ్రీనివాసరావు ...రెస్పాండెంట్స్

పై నెంబరు IPలో 1వ రెస్పాండెంట్‌ను Insolventగా declare చేసి పిటిషను 'బి' షెడ్యూలు దాఖలా స్థిరాస్తికి 1వ రెస్పాండెంటు, 2వ రెస్పాండెంటు పేర్న ది.01-09-2023 సం॥రం తేదీన వ్రాసిన రిజిష్టరు క్రయ దస్తావేజు నెం.5810/2023రు చెల్లదని, మరియు పిటిషను 'ఎ' షెడ్యూలు దాఖలా పిటిషనరుకు రావలసిన బాకీకు బైండ్ చేయవని ఇతర పరిహారముల నిమిత్తం పిటిషనరు దాఖలుచేసిన పై నెంబరు IP ది.**19-07-2024** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ **10.30** ని॥లకు ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలుగారి ద్వారా గాని హాజరై అక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపర్చడమైనది.

పిటిషను 'ఎ' షెడ్యూలు:

Principal amount under Promissory Note dt. 15-08-2022	Rs.4,00,000
Interest thereon from 15-08-2022 to 30-11-2023	Rs.1,55,999
Amount outstanding at the time of filling of the present IP	**Rs.5,55,999**

పిటిషను 'బి' షెడ్యూలు: East Godavari District, now Kakinada District, Tallarevu Sub-Registry, Kajuluru Mandal, Kajuluru Village, an extent of 291.55 sq.yds. i.e., 244.9 sq.mtrs. PC 0.06 cents of vacant site along with RCC Building Door No.not given at present (with plinth area of 1200 sq.mtrs.) situated on Southern side extent of Ac.0.68 cents situated out of full extent of Ac.1.17 cents which situated on Southern side of building belongs to Yalla Krishnamurthy in R.S. No.717/1 in Kajuluru Village is measured and bounded follows:
East: 41 ft - Site belongs to Kanaka Venkata Subbayya and others, **West:** 41 ft. - 18 ft width Road (Dari Margam), **North:** 64 ft - Boundary wall belongs to House of Yalla Krishna Murty, **South:** 64 ft - Site belongs to Yalla Venkanna. Within the above boundaries an extent of 291.55 sq.yds. or 244.90 sq.mtrs. or Ac. 0.06 cents of vacant site along with RCC Building with door ways etc., with all easementary rights therein.

కంబాల శ్రీధర్ పిటిషనర్ తరపు అడ్వకేట్
కాకినాడ
ది.02-07-2024
డో.నెం.16-34-55, 2వ వీధి, సాంబమూర్తి నగర్
కాకినాడ, సెల్: 9848236363

CHANGE OF NAME
I, HARITHA DONEPUDI (NEW NAME), W/o KRISHNA BANDI, Previously called HARITHA BANDI (OLD NAME), Resident of 10-1/15, Sri Haritha Hospital, opposite Busstand, Nidadavole East Godavari District, 534301 A P, Now Changed my name HARITHA BANDI (OLD NAME) to HARITHA DONEPUDI (NEW NAME). Today onwards Use my New Name for all further Transactions.

దస్తావేజు పోయినవి
కాకినాడ జిల్లా, శంఖవరం మండలం, శంఖవరం గ్రామం డో.నెం.3-153రు కాపురస్తులు కొండమూరి (లేటు) తమ్మిరాజు గారి కుమారుడు **కొండమూరి వి.వి. సత్యనారాయణ స్వామి** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నా యొక్క ఆస్తికి సంబంధించి అనగా ది.03-04-1985 సం॥రం తేదీన రాట నూకాలమ్మ వగైరాల వద్ద నుండి నా తండ్రిగారు (లేటు) కొండమూరి తమ్మిరాజు గారు కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం.**825/1985** (SRO తుని)ను ది.**28-06-2024** సం॥రం తేదీన ప్రస్తుతం అద్దెకు ఉంటున్న కాకినాడ, కోసూరివారి వీధిలో గల ఇంటినుండి జిరాక్స్ నిమిత్తం మెయిన్‌రోడ్డు, భానుగుడి బ్రిడ్జి దగ్గరలో గల జిరాక్స్ షాపుకు వెళ్ళుచుండగా మార్గమధ్యంలో సదరు దస్తావేజు పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.
కొండమూరి వి.వి.సత్యనారాయణ స్వామి
డో.నెం.3-153, శంఖవరం గ్రామం, శంఖవరం మండలం
కాకినాడ జిల్లా, సెల్: 8520029474

In the Court of the 6th Additional District Judge at Kakinada
I.A. 243/2021 in O.S. No. 38/2021
Between:
Gandham Venkateswara Rao and Others ...Petitioners/Plaintiffs
AND
Miriyala Gopala Krishna Murthy and Others ...Respondents/ Defendants
To:
Respondent/ Defendant-3:
Miriyala Vijaya Kumar, S/o. Gopala Krishna Murthy, Business, R/o. D.No. 8-24-1/6A, Gandhi Nagar, Kakinada, Kakinada District.

పై నెంబరు పిటిషన్/ దావాలో 3వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు/ దావా సమన్లు పంపినను తీసుకొనకుండగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 24-7-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషన్/ దావా మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
కె.వి.ఎస్.వి.లక్ష్మాజిరావు, అడ్వకేటు
కాకినాడ, సెల్: 9866211196

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. 22/2019
Between:
వాది: యేలేటి సుబ్బారావు
ప్రతివాదులు: గల్లా కోటేశ్వరరావు (died) వగైరా
D-4: ఆత్మూరి కాసులమ్మ
W/o. సాయిబాబు, 55 సం॥లు,
గృహిణి, రాజుగారి సందు, పెద్దాపురం.
ప్రకటన
పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన ఆత్మూరి కాసులమ్మ, W/o. సాయిబాబు, రాజుగారి సందు, పెద్దాపురంనకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను గ్రామంలో లేనట్లుగా తిరిగి వచ్చుచున్నందున ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, ది. 22-7-2024వ సం॥రం తేదీని మీరు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు దావా నుండి మిమ్ములను ఎక్స్‌పార్టీ చేసి మీ మీద ఎక్స్‌పార్టీ డిక్రీ పొందగలరని తెలియజేయడమైనది.
కె.వి.రాయుడు
వాది తరపు అడ్వకేటు, పెద్దాపురం

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
CRLMP No. 739/2010
M.C. No. 33/1988
Between:
Tontapaka Durga ...Plaintiff
AND
T.Ch.Subba Rao (died) and Others ...Respondents
R-3: Chitti @ Satha Kumari, D/o. father's name not known, Hindu, aged 62 years, R/o. Tanuku, West Godavari District. ...3rd Respondent

పై నంబరు పిటిషన్‌లో 3వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 10-7-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి 01-7-2024
దోకల శ్రీనివాసరావు అడ్వకేట్, రాజమండ్రి

నేడు జూనోసిస్ డే వైద్య శిబిరం

ప్రజాశక్తి -సామర్లకోట

ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా ఏరియా పశువైద్యశాలలో శనివారం యాంటీ రాబిస్ వ్యాక్సిన్ పంపిణీ శిబిరం నిర్వహిస్తున్నట్టు క్లబ్ అధ్యక్షుడు ఎస్ఆర్‌వైవిఆర్.ప్రసాద్, కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ, కోశాధికారి బడుగు సీతారామరాజు (బాబీ) తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పశువుల నుంచి మనిషికి వచ్చే వ్యాధులను అరికటేందుకు ప్రధానంగా కుక్కల ద్వారా ర్యాబీస్ వ్యాధి రాకుండా ఉండేందుకు పెంపుడు కుక్కలకు యాంటీ ర్యాబీస్ టీకాలు ఉచితంగా వెయ్యనున్నట్టు చెప్పారు.

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 517/2022, O.S. No. 63/2016
Between:
జగతి వెంకటరావు, వగైరా -పిటీషనర్లు/వాదులు
మరియు
1) జగతి సీతారత్నం (డైడ్)
2. జగతి నాగమణి, వగైరా
-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
To:
4 మరియు 12వ రెస్పాండెంట్స్ / ప్రతివాదులు:
R-4: జగతి లోవరాజు, తండ్రి: లేటు శేషగిరి, చక్రవర్తి అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, Opp: బొమ్మూరు పోలీస్ స్టేషన్, పద్మావతినగర్, రాజమండ్రి.
R-12: కమ్మేటి సిరి, తండ్రి: లేటు సత్యనారాయణ, C/o. చిక్కాల జగన్నాథం, గొల్లల వీధి, ఇరుమరక, Near: ముక్కామల, కొత్తపేట మండలం, కొత్తపేట J.C.J.C.
పై నెంబరు పిటీషన్ I.A. No. 517/2022 in O.S. No. 63/2016 SECTION 5 పిటిషన్ సంగతులు తెలియజేయు నిమిత్తం 4 మరియు 12వ రెస్పాండెంట్స్/ ప్రతివాదులుకు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికి సదరు 4 మరియు 12వ రెస్పాండెంట్స్/ ప్రతివాదులు బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా పిటిషన్ సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు పిటిషన్‌లో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది. 18-07-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవచ్చును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా: 18-07-2024
ఆత్మూరి సత్యనారాయణ
పిటీషనర్లు తరపు అడ్వకేట్
కొవ్వూరు కొవ్వూరు, తూ॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్
తేది.25-06-2024 సెల్: 9849847197

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 518/2022, O.S. No. 63/2016
Between:
జగతి వెంకటరావు, వగైరా -పిటీషనర్లు/వాదులు
మరియు
1) జగతి సీతారత్నం (డైడ్)
2. జగతి నాగమణి, వగైరా
-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
To:
4 మరియు 12వ రెస్పాండెంట్స్ / ప్రతివాదులు:
R-4: జగతి లోవరాజు, తండ్రి: లేటు శేషగిరి, చక్రవర్తి అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, Opp: బొమ్మూరు పోలీస్ స్టేషన్, పద్మావతినగర్, రాజమండ్రి.
R-12: కమ్మేటి సిరి, తండ్రి: లేటు సత్యనారాయణ, C/o. చిక్కాల జగన్నాథం, గొల్లల వీధి, ఇరుమరక, Near: ముక్కామల, కొత్తపేట మండలం, కొత్తపేట J.C.J.C.
పై నెంబరు పిటీషన్ I.A. No. 518/2022 in O.S. No. 63/2016 Abatement Set Aside పిటిషన్ సంగతులు తెలియజేయు నిమిత్తం 4 మరియు 12వ రెస్పాండెంట్స్/ ప్రతివాదులుకు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికి సదరు 4 మరియు 12వ రెస్పాండెంట్స్/ ప్రతివాదులు బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా పిటిషన్ సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు పిటిషన్‌లో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది. 18-07-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవచ్చును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా: 18-07-2024
ఆత్మూరి సత్యనారాయణ
పిటీషనర్లు తరపు అడ్వకేట్
కొవ్వూరు కొవ్వూరు, తూ॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్
తేది.25-06-2024 సెల్: 9849847197

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No. 519/2022, O.S. No. 63/2016
Between:
జగతి వెంకటరావు, వగైరా -పిటీషనర్లు/వాదులు
మరియు
1) జగతి సీతారత్నం (డైడ్)
2. జగతి నాగమణి, వగైరా
-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు
To:
4 మరియు 12వ రెస్పాండెంట్స్ / ప్రతివాదులు:
R-4: జగతి లోవరాజు, తండ్రి: లేటు శేషగిరి, చక్రవర్తి అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, Opp: బొమ్మూరు పోలీస్ స్టేషన్, పద్మావతినగర్, రాజమండ్రి.
R-12: కమ్మేటి సిరి, తండ్రి: లేటు సత్యనారాయణ, C/o. చిక్కాల జగన్నాథం, గొల్లల వీధి, ఇరుమరక, Near: ముక్కామల, కొత్తపేట మండలం, కొత్తపేట J.C.J.C.
పై నెంబరు పిటీషన్ I.A. No. 519/2022 in O.S. No. 63/2016 LR పిటిషన్ సంగతులు తెలియజేయు నిమిత్తం 4 మరియు 12వ రెస్పాండెంట్స్/ ప్రతివాదులుకు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికి సదరు 4 మరియు 12వ రెస్పాండెంట్స్/ ప్రతివాదులు బుద్ధిపూర్వకముగా Avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా పిటిషన్ సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు పిటిషన్‌లో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది. 18-07-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవచ్చును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా: 18-07-2024
ఆత్మూరి సత్యనారాయణ
పిటీషనర్లు తరపు అడ్వకేట్
కొవ్వూరు కొవ్వూరు, తూ॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్
తేది.25-06-2024 సెల్: 9849847197